క్లుప్తంగా

నేడు సింగరాయకొండలో కలెక్టర్ స్పందన

ఒంగోలు అర్బన్: ప్రతి బుధ, శుక్రవారాల్లో మండలంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో భాగంగా ఈ బుధవారం సింగరాయకొండ మండలంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టరేట్ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరాయకొండలోని గంజివారి కళ్యాణ మండపంలో స్పందన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారంలో రాచర్ల మండలంలో కలెక్టర్ స్పందన జరుగుతుందని తెలిపారు.

గణేశ్ నిమజ్జనానికి హాజరైన వరికూటి


గణేశుడి ఊరేగింపులో వరికూటి

టంగుటూరు: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టంగుటూరులోని చెల్లెమ్మతోటలో వినాయక విగ్రహం ఊరేగింపులో వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి విశిష్ట పూజలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. రాత్రికి గ్రామంలో విగ్రహాన్ని ఊరేగించి ఉదయం నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో మెరుగైన వైద్యం


వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రీధర్‌రెడ్డి

జరుగుమల్లి: గ్రామీణ ప్రాంత ప్రజలు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ కంచుకొండ శ్రీధర్‌రెడ్డి సూచించారు. మండలంలోని తూమాడు గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 38 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది చంద్రశేఖర్, శ్రావణి, అనూష, స్వాతి పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి

మద్దిపాడు: మండలంలో రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ సూచించారు. మండలంలోని అయ్యపురాజు పాలెం, సన్నమూరు రెవిన్యూ గ్రామాల్లో మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఏఓ మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందిని సంప్రదించి 30వ తేదీలోగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. కందిలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వీఏఏలు ఈర్ల చినబాబు, కె.రవికుమార్ రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న కాంప్లెక్స్ చైర్మన్, ఉపాధ్యాయులు

హనుమంతునిపాడు: ఇటీవల జిల్లా ఉపాధ్యాయులుగా ఎంపికైన ముక్కు తిరుపతరెడ్డికి, ఎస్. ప్రభాకర్‌కు హెచ్ఎంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ చైర్మన్ జీవీ. సురేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులకు మనం అందించిన విద్యా బుద్ధులకు నిజమైన గురుదక్షిణగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఉపాధ్యాయని వృత్తికి సంతృప్తిని ఇస్తుందన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు సన్మాన గ్రహీతలను కాంప్లెక్స్ చైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

టంగుటూరు: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన స్థానిక టోల్ ప్లాజా సమీపంలో మంగళవారం రాత్రి జరిగింది.

పోలీసులు తెలిపిన వివరాల మేరకు కావలికి చెందిన జయకాంత్, పి. సోమిత్‌లు కావలి నుంచి అద్దంకి వెళుతుండగా మార్గమధ్యంలో టంగుటూరు టోల్ ప్లాజా వద్దకు వచ్చే సరికి ముందు వెళ్తున్న కారు అకస్మాత్తుగా స్లో అవ్వడంతో రోడ్డు పక్కన ఉన్న లారీని ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టింది ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జాతీయ రహదారి అంబులెన్సులో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. సమాచారం అందుకున్న జాతీయ రహదారి పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

జన్మభూమి రుణం తీర్చుకుందాం


కలికవాయలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు


వెన్నూరులో మొక్క నాటుతున్న హెచ్ఎం భారతి


పామూరులో గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినులు


పామూరులో జాతీయజెండా, నాయకుల చిత్రపటాలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

పామూరు: త్యాగధనుల విజయగాథలను మననం చేసుకుని జన్మభూమి రుణం తీర్చుకుందామని కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయం ఎస్ఓ కటకం సజన అన్నారు. నాభూమి నాదేశం కార్యక్రమం మంగళవారం స్థానిక కేజీబీవిలో ఎస్ఓ సజన అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాలవల్లే స్వాతంత్య్రం లభించి నేడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామన్నారు. ఈసందర్భంగా జాతీయ జెండా, దేశనాయకులు చిత్రపటాలు చేత బూని కార్యక్రమంపై తహసీల్దార్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండ్లా శైలజ, ఏఓ వాణి, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): విద్యార్థులు దేశభక్తిని అలవరచుకుని దేశాభివృద్ధికి పాటుపడాలని కొండపి మండలం వెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం డి.భారతి సూచించారు. మంగళవారం నా భూమి–నా దేశం కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుంచి ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ శిలాఫలకం వరకు ర్యాలీ నిర్వహించి మొక్క నాటారు. అనంతరం పాఠశాల ఆవరణలో దేశాభివృద్ధికి పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు.

విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి

సింగరాయకొండ: ప్రతి విద్యార్థిలో దేశభక్తిని పెంపొందించే విధంగా దేశనాయకుల త్యాగాలను గుర్తు చేసుకునేందుకు నా మట్టి–నా దేశం కార్యక్రమం నిర్వహించినట్లు హెచ్ఎం ఎస్.సురేంద్ర తెలిపారు. కలికవాయ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు జాతీయతపై అవగాహన కల్పించారు. పొలానికి వెళ్లి మట్టిని తీసుకు వచ్చి చెట్లకు పోశారు. సర్పంచ్ చిడిపూడి వెంకటరత్నం, ఎంపీటీసీ ఉలిచి అరుణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ చామల వేణుగోపాలరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు బత్తుల వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు దేశనాయకుల చిత్రపటాలను ప్రదర్శిస్తూ భారత్ మాతకు జై అంటూ ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం కె.మహాలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: మండలంలోని మొగళ్లూరు గ్రామ పంచాయతీలో మేరి మాటీ–మేరీ దేశ్‌లో భాగంగా మంగళవారం అమృత కలశ్ యాత్రను ఎంపీడీఓ టి.సుకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మేళతాళాలతో కలశంను గ్రామంలో ఊరేగించారు. ప్రతి ఇంటి నుంచి మట్టిని, బియ్యాన్ని సేకరించారు.

పాడిరైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి


పొన్నలూరు: మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు


వావిలేటిపాడులో మాట్లాడుతున్న ఎంపీడీఓ జలజాక్షి

పొన్నలూరు: జగనన్న పాలవెల్లువ పథకం ద్వారా పాడి రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక సచివాలయం ఆవరణంలో మంగళవారం పాడి రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పాల వెల్లువ పథకం ద్వారా నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ సహాయ సహకారాలతో పాడిరైతుల సంక్షేమానికి రుణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. అలాగే పశుకిసాన్ పథకం, పీడీసీసీ బ్యాంక్ ద్వారా మహిళా పాడిరైతులకు ఆవుకు రూ.82 వేలు, గేదెకు రూ.101300 రుణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. అలాగే పాడి గేదెల నిర్వహణలో భాగంగా దాణా, గడ్డి కోసం ఆవుకు రూ.40 వేలు, గేదెకు రూ.50 వేల చొప్పున రుణం ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ పి.కోటేశ్వరరావు, జగనన్న పాలవెల్లువ రూట్ ఇన్‌చార్జి థామస్, సీసీలు వెంకటేశ్వర్లు, నరసయ్య, పంచాయతీ కార్యదర్శి హరినారాయణ మహిళలు పాల్గొన్నారు.

జరుగుమల్లి: పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ కె.జలజాక్షి పేర్కొన్నారు. మండలంలోని వావిలేటిపాడు గ్రామంలో మంగళవారం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ రుణ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. పెరిగిన పాల ధరల గురించి పాడి రైతులకు వివరించారు. కోఆపరేటివ్ బ్యాంకులు అందించే రుణాలను ఉపయోగించుకుని అదనపు గేదెలు కొనుగోలు చేసుకోవాలని మహిళలకు సూచించారు. పశువైద్యాధికారి ఎం. అరుణ మాట్లాడుతూ.. పాలల్లో వెన్న శాతం పెరిగేందుకు గేదెలకు పోషకాహారం అందించాలని చెప్పారు. బ్యాంక్ మేనేజర్ జీవీఎస్ఆర్ ప్రసాద్, ఏపీఎం భాగ్యలక్ష్మి, వావిలేటిపాడు ఎంపీటీసీ బత్తిన నాగలక్ష్మి, సర్పంచి పాలేటి వెంకటరత్నం, వైఎస్సార్ సీపీ నాయకులు బత్తిన మదన మనోహర్, సచివాలయ కార్యదర్శి బ్రహ్మయ్య, వనజ, మహిళలు పాల్గొన్నారు.

కోలాహలంగా నిమజ్జనోత్సవం


సీఎస్‌పురంలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

పామూరు: గణనాథుని నిమజ్జనోత్సవం మండలంలోని బొట్లగూడూరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నిమజ్జనోత్సవాన్ని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డిలు ప్రారంభించారు. 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణాధీసున్ని మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, ప్రత్యేక బాణాసంచా వెలుగుల్లో ఉత్సవంగా నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు ఆవుల రామక్రిష్ణ, రమేష్, తలుపుల సుసీల, మాల్యాద్రి, యాటా రాజేంద్ర, ఆవుల మహేంద్ర, యర్రసింగు రమేష్, పోలినేని మహేష్, నవీన్, నల్లబోతుల రామారావు, పోలినేని నరేంద్ర భక్తులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): సకల గణాధిపతి గణేషుని నిమజ్జనోత్సవం సీఎస్‌పురంలో వైభవంగా నిర్వహించారు. 9 రోజులపాటు పూజల అనంతరం నిమజ్జనం సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమం, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సందుగడ్డ వీధిలోని వినాయక మండపం లడ్డు రు.3.69 లక్షలకు బీజేపీ మండల అధ్యక్షుడు ఇండ్ల సత్యం పాటలో సొంతం చేసుకున్నారు. వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్.బజాజ్ బుజ్జి, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

7న మండల సమావేశం

పామూరు: మండల సమావేశంలో వచ్చే నెల 7న శనివారం ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మంగళవారం ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీలు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు హాజరుకావాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

బీమా నగదు అందజేత


కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న సర్పంచ్

పొన్నలూరు: మండలంలోని జెడ్.మేకపాడు గ్రామానికి చెందిన కందుల ఆదాం మంగళవారం అనారోగ్యంతో మరణించగా వైఎస్సార్ బీమా కింద మట్టి ఖర్చులకు రూ.10 వేలు నగదును మృతుని కుటుంబ సభ్యులకు సర్పంచ్ కాటూరి రంగయ్య అందజేశారు. వైఎస్సార్ బీమా పథకం కింద మిగిలిన మొత్తాన్ని త్వరలోనే బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు.

ముమ్మరంగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే


కూటాగుండ్లలో సర్వే నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

హనుమంతునిపాడు: మండలంలో 14 హెల్త్ క్లీనిక్ సెంటర్ల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే ముమ్మరంగా సాగుతోంది. మంగళవారం కూటాగుండ్ల, సీతారాంపురం, ముప్పాళ్లపాడు, దాసరిపల్లి, కొండారెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో సర్వే నిర్వహించారు. సర్వేలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వల్ల అందించే ఆరోగ్య వైద్య సేవలను గురించి చెప్తున్నారు. అనంతరం మీ ఇళ్లలో ఎవరైనా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారని అడిగి తెలుసుకుంటున్నారు. సమస్యలు ఉన్న చెప్పాలని సూచిస్తున్నారు. ఈ సందర్భంగా మెడికల్ అధికారి ఎం.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి కార్పొరేట్ వైద్యుల ద్వారా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి కార్పొరేట్ ఆస్పత్రిలో ఆపరేషన్లు నిర్వహించి మందులు అందిస్తారన్నారు.

'సంకల్పం' ద్వారా జీవన నైపుణ్యాలు పెంపుదల


మాట్లాడుతున్న ఎంఈఓ కొండారెడ్డి

సీఎస్‌పురం (పామూరు): సంకల్పం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల పెంపుదలకు కృషిచేయాలని ఎంఈఓ రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని డీజీపేట, అంబవరం, నల్లమడుగుల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పాఠశాల సముదాయ శిక్షణ తరగతులను మంగళవారం ఆయన పరిశీలించారు. 6 నుంచి 8వ తరగతి వరకు చదివే పిల్లలకు ప్రతి శుక్రవారం 'సంకల్ప' ఇవ్వాలని, ఈ శిక్షణ 20 సెక్షన్లుగా ఉంటుందన్నారు. వచ్చే నవంబర్ నెల మొదటివారంలో జరగనున్న నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంగన్‌వాడీల్లో చదువుతున్న పిల్లలను చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేయాలని ఎంఈఓ తెలిపారు. స్థానికంగా కొనుగోలు చేసిన విద్యుత్ సామగ్రి బిల్లులను వెంటనే అప్‌లోడ్ చేయాలని హెచ్ఎంలకు సూచించారు. పాఠశాల సముదాయ చైర్మన్లు షేక్ ఖాదరున్నీసాబేగం, డేవిడ్, హనుమంతరావు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి


స్వర్ణ పతక విజేతలతో రెజ్లింగ్ సంఘ కార్యదర్శి సురేష్

జరుగుమల్లి: జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని క్రీడాకారుల తల్లిదండ్రులతో ప్రకాశం జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి పి.సురేష్‌రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించిన విద్యార్థులు ఈ నెల 28 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని రోహతక్‌లో మహారుషి దయానంద్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొననున్నారు. స్వర్ణ పతక విజేతలు ఎస్.అంజనాదేవి, కె.కోటేశ్వరి, దాసరి నిఖితాదేవి, డి.రాజు, కె.మణికంఠ, ఎస్. ఆష్రఫ్ హుస్సేన్ మంగళవారం మధ్యాహ్నం రైలులో బయలుదేరి వెళ్లారు. జాతీయ స్థాయిలో పతకాలు తీసుకు రావాలని ఒంగోలు మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, క్రీడాకారుల కోచ్ శ్రీలక్ష్మి, కార్యదర్శి సురేష్‌రెడ్డి, క్రీడాకారుల తల్లిదండ్రులు అభినందించారు.

పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ


పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

లింగసముద్రం: మంచి పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత సమస్యను అధిగమించగలమని సీడీపీఓ బి.వి జయకుమారి అన్నారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా పెదపవని సెక్టార్ పరిధిలో పెదపవని అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం పోషకాహార ఆవశ్యకతపై గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలకు ఎంపీడీఓ శేషుబాబుతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహార లోపం వల్ల రక్తహీనతకు గురవతారన్నారు. ఆకుకూరలు, తాజా పండ్లు, గుడ్లు, పాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. అనంతరం తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న ఆహారం ఎలా తయారు చేయాలో వివరించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ నీలాంబరి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా అంగన్‌వాడీ కేంద్రాలు


ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

పామూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న ప్రత్యేక చొరవతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా రూపుదిద్దుకుంటున్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతి అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని వగ్గంపల్లి సెక్టార్ పరిధిలోని నర్రమారెళ్లలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులకు పౌష్టికాహార ఆవశ్యతను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని కార్యకర్త సునీతకు సూచించారు. సర్పంచ్ గంధం సుధారాణి, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక


పోటీలకు ఎంపికైన మర్లపాడు విద్యార్థులు

టంగుటూరు: సంతనూతలపాడు మండలంలోని మంగమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–14, 17 విభాగాల్లో జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ జట్లను మంగళవారం ఎంపిక చేశారు. మర్లపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు అండర్–17లో వి.శ్రీనాథ్, అండర్–14లో కె.హేమలత, కె.కౌషిక్‌కుమార్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని హెచ్ఎం ఆదినారాయణ, పీడీ కౌసల్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

పీసీపల్లి: రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కె. మాధవరావు కోరారు. మండల పరిధిలోని పెదఅలవలపాడు రోడ్డు వద్ద మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విలువైన ప్రాణాలను నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి కోల్పోవద్దన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రజలను ఎక్కించరాదన్నారు. మనం చేసే తప్పులతో ఇంట్లో వారు అనాథలుగా మిగిలిపోతారన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు


మాట్లాడుతున్న మున్సిపాల్ చైర్మన్

కనిగిరి: పట్టణ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 5వ వార్డు వడ్డెపాలెంలో కౌన్సిలర్ దేవరాజుతో కలిసి చైర్మన్ పర్యటించారు. ఈసందర్భంగా స్థానిక ప్రజలతో వార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డెపాలెం ప్రజలకు నీరు అందించేదుకు పైపులైన్లు ఏర్పాటు చేశామన్నారు. వడ్డెపాలెంలో మిగిలిన లైన్లకు కూడా పైపులైన్ల ద్వారా నీరు అందించాలని స్థానికులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన స్పందిస్తూ పైపులైన్లు పొడిగించి అందరికీ నీరు సరఫరా అయ్యేలా చూస్తామన్నారు. కౌన్సిలర్ దేవరాజు, శానిటరీ కార్యదర్శి బొట్టుశ్రీను, మాన్సూర్, తిరుపతయ్య, శ్రీను, రమణయ్య పాల్గొన్నారు.

బాలికలకు అవగాహన సదస్సు



మాట్లాడుతున్న డీఎస్పీ రామరాజు

కనిగిరి: స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వైఎస్సార్ బాలికల జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు కె.వియలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ రామరాజు మాట్లాడుతూ ఆడపిల్లలో స్ఫూర్తిని కలిపించి దిశయాప్ అవశ్యకతను విరించారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన ఫౌండేషన్ చైర్మన్ ఈదా శామ్యూల్‌రెడ్డికి అభినందలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ శామ్యూల్ రెడ్డి ఇంట్లో జరిగిన కష్టం, మరి ఏ ఇంట్లో జరగకూడదని ఆశించారు. స్పందన ఈదాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంఈఓ నారాయయరెడ్డి, ఎంఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, రమేష్ బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బస్ డిపో పరిశీలన

వలేటివారిపాలెం: స్థానిక ఆర్టీసీ డిపోను కందుకూరు డిపో మేనేజర్ కె.పెద్దన్న మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు బస్ డిపో పరిధిలోని వలేటివారిపాలెం ఆర్టీసి డిపోను ప్రయాణికులు వినియోగించుకునేందుకు వీలుగా లేదని దీన్ని వినియోగానికి తీసుకు రావడానికి సమయం పడుతుందని తెలిపారు. అంత వరకు ఈ ఖాళీలుగా ఉన్న ఈ రూమ్‌లను అద్దెకు ఇస్తే ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుందని తెలిపారు. డిపో పరిసరాల్లో కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు కంకర రాళ్లు పోసి ఉండటంతో అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కిసాన్ క్రెడిట్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న పశువైద్యాధికారి విజయ మాధవి

టంగుటూరు: పాడి రైతులు కిసాన్ క్రెడిట్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి విజయ మాధవి సూచించారు. మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో మంగళవారం జగనన్న పాల వెల్లువలో భాగంగా నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ లోన్ మేళా నిర్వహించారు. ఆలకూరపాడు గ్రామంలో 45 మంది రైతులు రుణాల కోసం అర్జీలు అందించారని పశువైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో జేపీపీ రూట్ ఇన్‌చార్జి కుమార్, గ్రామీణ పశువైద్యాధికారి రమేష్, వెలుగు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యం


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న హెచ్ఎం కె.మహాలక్ష్మి

సింగరాయకొండ: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని హెచ్ఎం కె.మహాలక్ష్మి, హరేరామ్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి అథ్లెటిక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోటీల్లో ఆరు మండలాల నుంచి 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ అశోక్, పీడీలు మాల్యాద్రి, జంషీర్, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.